"ఎప్పుడూ వంటింట్లోనేనా ?" కసిరింది శ్రీమతి.

"మరి కొంగున ముడేసుకున్నావు కదా డార్లింగ్ - నీ వెంటే నేను" చెప్పాను.


"కంటి తుడుపు కబుర్లు వద్దు శ్రీవారూ - నా చెవుల్లో పూలు లేవు" చిరుకోపంగా అంది అర్ధాంగి.

"కనీసం తల్లో ఉన్నాయి కదా!"

"బోడి తెలివి తేటలకి సంతోషించాం."

అప్రయత్నంగా నా గుండు తడుముకున్నాను - ఈ మధ్యే తిరుపతి వెళ్లి వచ్చాను.

"అద్భుతంగా కొట్టావోయ్ - పన్" మెచ్చుకున్నాను.



# సంకల్పం

— మన్నాటి

"థ్యాంక్స్" మూతి తిప్పింది శ్రీమతి - తన పని తను చేసుకుంటూ -

"అయినా అంత కోపం ఎందుకు రాణీ నా మీద" అడిగాను జాలిగొలిపేలా - కారణం నాకు తెలిసినా.

చేస్తూన్న పని ఆపి నాకేసి తీవ్రంగా చూసిందామె.

"భస్మం చేస్తావా ?" అడిగాను. -

"కనీసం భారత దేశపు మధ్య తరగతి గృహిణులకు దేవుడు ఆ శక్తి ఇచ్చినా బావుండు" ఓ నిట్టూర్పు విడిచి అన్నది.

"అంతంత తప్పులేం చేస్తున్నారో పతి దేవుళ్ళు ?" అడిగాను.

"చెప్పనా ?" అడిగింది నా కళ్ళలోకి చూస్తూ.

తల ఊపాను.

"భార్య వంటింట్లో పడి వండి వారుస్తూంటే ఈ మధ్య తరగతి మగాళ్ళు ఆఫీసుల సాకు అడ్డం పెట్టుకుని ఇంట్లోంచి బయటపడతారు."

"అందులో తప్పేముంది ?"

"అంత వరకూ పర్లేదు. ఆఫీసు నుండి నేరుగా ఇంటికొచ్చిన పాపాన పోరు - ఇంట్లో భార్య ఒకటి ఉందీ - అది తన కోసమే ఎదురు చూసి చస్తోంది అన్న ఆలోచన రాదు. స్నేహితుల పేరు చెప్పి - పార్టీల పేరు చెప్పి ఏ అర్ధరాత్రో ఇంటికి చేరడం - తలుపు తెరవగానే ఎర్రబడ్డ కళ్ళూ - తూలుతున్న పళ్ళూ - పగరు వాసనా - చంటి పిల్లలు చూస్తే జడుసుకునేలా."

నేనేం మాట్లాడలేదు - తనే కొనసాగించింది.

"ఇంకొన్ని క్వాలిటీస్ ఉన్నాయిలెండి - పగలూ, రాత్రీ అనక ముగ్గురు స్నేహితుల్ని వెంటపెట్టుకుని చతుర్ముఖ పారాయణం చేయడం - ఆఫీసులెగగొట్టి రేసులాడ్డం - ఇన్స్టెంట్ లాటరీస్‌లో డబ్బులు తగలె య్యడం."

నేను మౌనంగా సిగరెట్ వెలిగించబోయాను.

"వంటింట్లో కాల్చకండి - బయట తగలెట్టండి" రుసరుసలాడింది.

"మళ్ళీ బావుంది చామంతీ - పన్" ప్రయత్నం విరమించుకున్నాను.

"అసలు 'పన్' అంటే తెలుసా మీకు ?" అడిగింది.

మనకన్నా తెలివిగల ఆడ స్త్రీలను భార్యలుగా చేసుకుంటే ఇలాంటి ప్రమాదాలే ఎదురవుతాయి. గ్రామరూ - స్పెల్లింగ్‌తో సహా క్లాసులు తీసుకుంటారు. కానీ ఏం చేయడం ? ఆడది మూడు ముళ్ళూ పడే వరకూ తెలివితేటల్ని ప్రదర్శించదు. మగాడు మోసబోతాడు.

"పన్ సంగతి వదిలేద్దూ ! నువ్వేదో చెపుతున్నావు" గుర్తు చేశాను.

"అవును కదూ ! మీ తాగుడూ తందనాల గురించే - అంతంత డబ్బు ఆరోగ్యాన్ని చెడగొట్టే తాగుడికీ - సిగరెట్లకీ - మానసికంగా బలహీనుల్ని చేసే అదృష్టం అనే భ్రమ మీద రూపొందించబడ్డ ఆటలకీ - పందేలకీ - లాటరీలకీ తగలెయ్యకపోతే - దాన్ని సద్వినియోగం చెయ్యరాదూ ?"

"ఎలా ? పెళ్ళాలకి చీరలు కొనిపెట్టా ?" అడిగాను.

"అంత దురాశ ఎన్నడూ లేదులెండి." వెటకారంగా అంది శ్రీమతి.

పెద్ద చిక్కు ఆడాళ్ళతో - వాళ్ల జడల్లాగే -

నవ్వాను - "ఇంతకన్నా ఆడాళ్ళ దృష్టిలో సద్వినియోగం అంటే వేరే అర్థాలుంటాయంటావా ?"

"ఎందుకుండవు ?" మగాడు బలాదూర్‌గా తిరిగి

అలవర్చుకోలేని విశాల దృక్పథాన్ని స్త్రీ వంటింట్లో కూర్చునే పుస్తకాల ద్వారా అవగతం చేసుకుంటుంది'' గర్వంగా చెప్పిందామె.

మళ్ళీ నవ్వాను ''ఆడదానిలో సంకుచితత్వమేగానీ - విశాలత్వం ఎన్నడూ చూళ్ళేదు నేదు. అదే గనక ఉంటే **అత్తలతో - ఆడబిడ్డలతో - తోటి కోడళ్ళతో** - వదినలతో - మరదళ్ళతో - ఇన్ని రాజకీయాలెందుకు చేస్తుంది? ఈ వంటింటి రాజకీయాలు భరించలేకే - ఇంటికొస్తే ఏం గండమో అనే భయంతో మధ్య తరగతి మగాడు బజార్లో బ్రతుకుతుంటాడు. మగాణ్ణి ఏ ఆడదీ అర్థం చేసుకుని లాలించదు'' చెప్పాను - శ్రీమతిని ప్రస్తుత సమస్య నుండి దూరంగా లాక్కెళ్తూ.

కానీ నా శ్రీమతి జీనియస్!

''పాయింట్ మళ్ళించకండి - దాని గురించి మళ్ళీ మాట్లాడుదాం. మనం ప్రస్తుతం మాట్లాడేది మీరు చేసే డబ్బు దుబారా గురించి.''

''చెప్పు మరి! ఎలా సద్వినియోగం చేయాలో?'' అడిగాను.

''మాట మీద నిలబడే అలవాటు లేని మీతో వాదించి ఏం లాభం? ఇప్పుడు ఊఁ! కొట్టేసి తరువాత వట్టించుకోరు?''

భార్య చీదరిస్తే మగాడు తట్టుకోలేడు - అదీ భారత దేశంలో!

''ఆట్టే వాగకు'' కోపంగా అన్నాను.

ఓ సారి నాకేసి చూసి చిన్నగా నవ్వింది'' రోషం భార్యమేదేనా? ఇప్పుడు మీరివ్వ బోయే మాట మీద కూడా ఉంటుందా?''

''ఏం మాట ఇవ్వాలి''

''ముందు మాట ఇచ్చేయండి''

''విషయం తెలిస్తే గానీ ఇవ్వను''

''ఎందుకు?''

''ముందరి కాళ్ళకి బంధం వేయడంలో స్త్రీలే ఫస్టని నాకు తెలును''

''ఎంత భయమండీ'' చిన్నసైజు హేళన నవ్వు నవ్వింది.

''ఆల్‌రైట్!'' రోషంగా అన్నాను మాట ఇస్తున్నాను''

''గుడ్‌బోయ్'' మెచ్చుకుంది ''ఈ రోజు మే నెల ఒకటో తారీకు మళ్ళీ వచ్చే మే ఫస్ట్ వరకూ....''

''నేను మందుకొట్టడం- పేకాడ్డం మానేయాలి అంతేగా? కోపంగా అన్నాను.

''పూర్తిగా కాదు'' చిర్నవ్వు నవ్వింది శ్రీమతి- ''నగం మాత్రమే''

''అంటే—?'' అర్థం కాక అడిగాను.

''అంటే— తాగుడుకి వంద ఖర్చు పెడదామనుకున్నారనుకోండీ- యాభై మాత్రమే ఖర్చు పెట్టాలి. మిగిలిన యాభై నాకివ్వాలి. పేకాట నాలుగు గంటలు ఆడదామనుకున్నారనుకోండీ- రెండు గంటలే ఆడాలి. అలాగే మిగతావన్నీ- అయితే పెడదామనుకున్న ఖర్చులో నగం నాకివ్వాలి ఈ నంవత్సరం పాటూ''

''నేను ఆలోచిస్తూండిపోయాను-

''ఇంకా ఏం ఆలోచిస్తున్నారు? మీరు నాకు మాట ఇచ్చేశారు'' నంతోషంగా అంది శ్రీమతి.

ఓ నిట్టూర్పు వీడిచి ''సరే'' అన్నాను.

ఎన్నోసార్లు ఎన్నో వాగ్దానాలు చేశాను. అన్నీ మూటగట్టి మూసీలో విసిరేశాను. అయితే- ఈ సారి మాత్రం అలా చేయదల్చుకోలేదు. నిజానికి ఈ సారి నాకు మాట తప్పాల్సిన అవసరం కూడా లేదు-



రంగారావు: నీ రచనలు దిన,వార, పక్ష, మాస పత్రికలన్నింటిలో వచ్చాయన్నావు. ఇంతకీ నీ రచనలు కథలా ? కవితలా?

సుందర్రావు: **ఉత్తరాలు!**

- కలవలపల్లి బాలసుబ్రహ్మణ్యం
కరీంనగర్

ఎందుకంటే-

శ్రీమతి షరతు ప్రకారం- వంద తాగాలనుకుంటే- యాభై మాత్రమే తాగాలి.

కానీ ఇకముందు- వంద తాగాలను కుంటే- రెండు వందలు ఖర్చు పెట్టాలనుకున్నానంటే సరి! సమస్య సులభంగా తీరిపోతుంది.

''కానీ- ఈ డబ్బుతో నువ్వేం చేద్దామనుకుంటున్నావు?'' అడిగాను.

''నేనూ జూదం ఆడాలనుకుంటున్నాను. అయితే- మీలా ఫలితం ఆశించి కాదు- ముఖ్యంగా గుడ్డిగా కాదు'' చెప్పిందామె మెరుస్తూన్న కళ్ళతో.

* * *

అయితే-నా అర్థాంగి విధించిన షరతులో లిటిగేషన్ నాకు నాలుగు రోజులు తరువాత గానీ అర్థం కాలేదు-

''మళ్ళీ ఫుల్‌గా తాగొచ్చినట్టున్నారు?'' కోపంగా అంది అర్థాంగి.

''అబ్బే లేదు: నగమే తాగాను. కాదా అంటే- ఈ రోజు రెండొందలు తాగుదామనుకున్నాను'' తెలివిగా నవ్వాను.

''అయితే నాకే మంచిది'' చెప్పింది శ్రీమతి సంబరంగా.

''ఏం?''

''మిగిలిన వందా ఇటిచ్చేయండి''

''అదేంటి?''

''అదంతే! మీరు తాగాలనుకున్నా దాంట్లో నగం నాకిచ్చే ఏర్పాటు ఉంది మర్చిపోయారా?''

'అమ్మ- శ్రీమతీ- కొట్టావుదెబ్బ' మనసులో అనుకున్నాను. మాట్లాడకుండా వందతీసి ఇచ్చాను.

కానీ ఇలా తాగినప్పుడల్లా వంద వంద తీసివ్వలేను కదా-



''ఏమిటొదినా బట్టలు తెల్లగా మెరుస్తున్నాయ్ ఏ సబ్బుతో ఉతుకుతున్నావ్? ఆ రహస్యమేమిటో నాకూ చెప్పవూ''?

''అదేదో డూప్లికేటు సబ్బులే వదినా''

- ఎమ్. లక్ష్మీనారాయణ్
హైదరాబాద్

దాంతో ఆమె లిటిగేషన్ అర్థమయింది.

నేనెంత తక్కువ తాగితే- అంతతక్కువ ఇవ్వాల్సుంటుందామెకి. తక్కువే తాగసాగాను.

* * *

నెలలు భారంగా గడిచాయి.

చూస్తూండగానే నంవత్సరం నిండిపోయింది.

మే ఫస్ట్ రానే వచ్చింది-

ఉత్సాహంగా శ్రీమతిని చేరుకున్నాను.

''చెప్పు- అలివేణీ''

ఏంటి?''

''నా డబ్బుని ఎలా సద్వినియోగం చేశావో''

''నిజంగా మీకు చూడాలని ఉందా?''

''ఎందుకుండదూ- నేను త్యాగం చేసిన ఆనందం కదూ- ఆ డబ్బు''

''అయితే పదండి'' ఆమె కళ్ళలో దాచుకోలేని నంతోషం కనిపిస్తోంది చిన్న పిల్లలు ఇసుక గూడు కట్టి తండ్రికి చూపించేటప్పుడు కలిగే నంతోషం అది.

ఆశ్చర్యంగా ఆమెతో పాటూ బయల్దేరాను- స్కూటర్ మీద.

ఓ గుడిసెల ప్రాంతానికి చేరుకుంది స్కూటర్.

ఆపాక- కొంతదూరం నడిపించి ఓ గుడిసెముందు ఆగింది శ్రీమతి. ఆ గుడిసె చుట్టు పక్కల ఎంతో శుభ్రంగా ఉంది. బయట ముగ్గులు పెట్టి ఉన్నాయి. లోపల్నించి కొందరు పిల్లల అరుపులు వినపడ్తున్నాయి.

''ఏమిటిది'' అడిగాను లోపలికి తొంగి చూస్తూ.

లోపల పదిమంది పిల్లలు చదువుకుంటున్నారు.

అ ఆ ఇ ఈ లు-

ఏ బి సి డీ లు-

ఒకటి- రెండు- మూడు- నాలుగులు-

ఓ యువకుడు ఆ పిల్లలతో చదివిస్తున్నాడు- పలకల మీద దిద్దిస్తున్నాడు.

''ఏమిటిది!!?''

ఆమె నంతోషంగా చెప్పింది.

''ఈ నంవత్సరమంతా కలిపి మీరు మిగిల్చిన డబ్బు- ఐదువేలా ఆరువందలా నలభై రూపాయలు- నగటున నెలకి నాలుగు వందలా అరవై రూపాయలు. వాటిల్లో మూడు వందలు చదువు చెప్పే నిరుద్యోగ యువకుడికి- వంద రూపాయలు ఈ పిల్లల పలకా బలపాలకీ పుస్తకాలకీ- అరవై రూపాయలు ఈ గుడిసె మెయింటెనెన్స్‌కీ'' చెప్పింది శ్రీమతి.

చిత్తరువులా నిలబడిపోయాను నేను.

''విద్యాదానం అంటే ఓ కొత్త జీవితాన్ని ప్రసాదించడమే నండీ! ఈ పది మంది కుర్రాళ్ళలో ఎవరో ఒకరు రేపు మన దేశానికి ఘనకీ వచ్చే సైంటిస్టో- డాక్టరో- ఇంజనీరో కావచ్చు. లేదా జగతిని జాగృతపరిచే కవో కథకుడో కావచ్చు. డబ్బులతో లాటరీ టిక్కెట్లు కొని- గుర్రెపు పందేలాడి అదృష్టం కలిసొచ్చే ఛాన్సు కోసం ఎదురు చూడడం కంటే- ఈ పసిపిల్లలమీద డబ్బు ఖర్చు పెట్టి రేపటి దేశభవిష్యత్తు కోసం 'లక్కీడిప్' తీయడం మంచిది- అని అన్పించింది నాకు- ఏమంటారు?'' అడిగిందామె.

ఏమంటాను?

*